# గ్రామాలను అభివృద్ధి చేశాం



బీర్‌పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పక్కన సంజయ్ కుమార్, దావ వసంత

- బీర్‌పూర్‌లో నాటి పరిస్థితులు లేవు
- పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం
- డాక్టర్ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీర్‌పూర్‌లో డబుల్ రోడ్డు, మండల కేంద్రం లోని ఎస్టీ తండాలను పంచాయతీగా మార్చుతాం
- గురుకుల పాఠశాలను మండల కేంద్రానికి తీసుకొస్తాం
- నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 18: పదేళ్లపాటు గతంలో లేని విధంగా గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేశామని, చేసిన పనులన్నీ మీ కండ్ల ముందే కనిపిస్తున్నాయని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నాడు బీర్‌పూర్ నక్సల్స్ ప్రాబల్య ప్రాంతంగా ఉండేదని, తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చామని నాటి పరిస్థితులు ఇప్పుడు లేవని పేర్కొన్నారు. శనివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, నాయకులుతో కలిసి రోడ్ షో నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతూ దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి సంజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, అక్కడక్కడ మిగిలిపోయిన సమస్యలు ఏమైనా ఉంటే వాటిని కూడా అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. బీర్‌పూర్‌లో డబుల్ రోడ్డు, మండల కేంద్రంలోని ఎస్టీ తండాలను పంచాయతీగా మార్చమని, వేరే ప్రాంతాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను బీర్‌పూర్ మండలంలో ఏర్పాటు చేయాలని విన్నవించారని, వీటిని తప్పకుండా చేస్తామని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో రోళ్లవాగు ప్రాజెక్టును రూ.136 కోట్లతో ఆధునీకరణ చేపట్టామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. అప్పట్లో కురిసిన భారీ వర్షాలకు రోళ్లవాగు పాతకట్ట కొట్టుకుపోయిందని, గ్రామాల్లో కరెంట్ లేక అంధకారం ఉంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే స్పందించి 90 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, 900 విద్యుత్ పోల్స్‌ను వేయించి ఒకే ఒక్క రోజులో సమస్య పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు, గత పాలకుల పనితీరు ఎంత తేడా ఉందో చూడాలన్నారు. పోడు భూములకు కూడా పట్టాలు ఇచ్చామన్నారు. మిగితా వారికి కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్సీ కవితకు మహిళలు బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. మహిళలతో కాసేపు ముచ్చటించి వారితో కలిసి ఫొటోలు దిగారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, జిల్లా రైతుబంధు స మితి సభ్యుడు కొల్ముల రమణ, మండల కన్వీనర్ మేరుగు రాజేశం, బీఆర్ఎస్ అధ్యక్షుడు నారపాక రమేశ్, ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్ల మైపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు గర్షకుర్తి శిల్ప, రిక్కల ప్రభాకర్, మేసు ఏసుదాసు, ఎలగందుల లక్ష్మి, నారపాక రమ, బందెల మరియా, చిక్రం సుగుణ, పర్వ తం రమేశ్, రవీందర్, బోడ స్వప్న, చుంచు శారద, ఆలయ చైర్మన్ నేరెళ్ల సుమన్ గౌడ్, మాజీ చైర్మన్ గోనె రమణారావు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


సమావేశానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, నాయకులు, కార్యకర్తలు


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కలెక్టర్ యాస్మిన్ బాషా.. వీఆర్‌కే కళాశాల పరిశీలన

జగిత్యాల, నవంబర్ 18: లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం నూకపల్లిలోని వీఆర్‌కే కళాశాలను అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాట్లను ఈ నెల 28వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలను లెక్కింపు కేంద్రాల్లో భద్రపరచడం జరుగుతుందని, ఆ లోపల లెక్కింపు కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ వెంకటస్వామి, పంచాయతీ రాజ్ ఈఈ రెహమాన్, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సురేశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలులో ఖైదీలతో సమావేశం



మాట్లాడుతున్న ప్రసాద్

జగిత్యాల, నవంబర్ 18: జిల్లా కేంద్రంలోని సబ్ జైలులోని ఖైదీలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జగిత్యాల కార్యదర్శి ప్రసాద్ శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని స్పెషల్ సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థికం స్థోమత లేని ముద్దాయిలకు ప్రభుత్వం తరపున ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కే చంద్రమోహన్, సతీశ్, విజయ్ కృష్ణ, జైలర్ మొగిలేశ్, జైలు సిబ్బంది, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

## సంజయ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 18: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలు, చేపట్టబోయే పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 18: బీర్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు సెంట్రల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బసవ రాజేంద్ర పరిశీలించారు. మంగెళ, కమ్మునూర్ గ్రామాల్లో పర్యటించి పోలింగ్ బూత్‌లల్లో వసతులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీవో రామకృష్ణరాజు, సెక్టార్ అధికారులు తదితరులు ఉన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న సెంట్రల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్

## అలరించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

జగిత్యాల రూరల్, నవంబర్ 18: ధరూర్ గ్రామం మౌంట్ కార్మెల్ పాఠశాలలో విద్యార్థులతో రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రొవెన్షియల్ సిస్టర్ జియో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జ్యోతిస్ మరియా, ఫాదర్ జోసెఫ్ రెడ్డి సిస్టర్స్, ఎఫ్ఆర్‌వో ప్రణీత్ కౌర్, రాజన్న, ముసిపట్ల రాజేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిస్టర్ జియో

## జడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శన


మాట్లాడుతున్న రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రాజీవ్

జగిత్యాల టౌన్/కొడిమ్యాల, నవంబర్ 18: కొడిమ్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రాజీవ్ సందర్శించారు. జిల్లాలో అమలవుతున్న ఉన్నతి, తొలి మెట్టు కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి హాజరయ్యారు. అలాగే పూడూరు, చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఇంగ్లిష్, సాంఘిక ఉపాధ్యాయుల తరగతి గదిలో కూర్చొని బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ప్రతి రోజూ ప్రధానోపాధ్యాయుడు ఒక్కో టీచర్ క్లాసును అబ్జర్వ్ చేసి రికార్డు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భనలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ వినయ్‌కుమార్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ కొక్కుల రాజేశ్, మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ పాల్గొన్నారు.